Visakhapatnam Port Authority launched a mega plantation drive of 1 million saplings in the coming next three years to ensure complete greenery in various places of the district with the theme “Ek Ped Ma Ke Naam” ( 22-02-2025)

In line with the call of Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu , to implement the vision of Indian Prime Minister Narendra Modi dreem project  Swachh Bharat, and make Andhra Pradesh a green state, the Visakhapatnam Port Authority, in collaboration with the Visakha District Collector, has launched a project to develop a green city.

# ‘గ్రీన్ విశాఖ’ మిషన్ లక్ష్యం పది లక్షల మొక్కలు

## విశాఖపట్నం పోర్టు, జిల్లా యాంత్రాంగం సంయుక్త కార్యాచరణ











**విశాఖపట్నం /న్యూస్ విజన్:** స్వచ్ఛతా కాంపెయిన్ 4.0, స్వచ్ఛతాహి సేవా 2024లో భాగంగా "ఏక్ పేడ్ మా కే నామ్"పేరుతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ను విశాఖపట్నం పోర్టు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలు చోట్ల నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణలో స్థానికులను భాగస్వాములుగా చేస్తూ పోర్టు ఈ కార్యక్రమాలను చేపట్టింది. వచ్చే మూడేళ్లలో పది లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములు కావాలని పోర్టు యాజమాన్యం జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ కు ఈ ఏడాది జనవరి 22 లేఖ రాసింది.పోర్టు పిలుపునకు విశాఖ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. పర్యావరణ పరిరక్షణకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన పోర్టు యాజమాన్యాన్ని అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కలెక్టర్ ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా గ్రీన్ విశాఖ మిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. గ్రీన్ విశాఖ మిషన్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు కార్యచరణను రూపొందించారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోస్, స్కూల్స్, కాలేజీలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రీన్ విశాఖ మిషన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను చర్చించేందుకు అన్ని విభాగాలతో ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటి సమావేశాన్ని ఫిబ్రవరి 13 రెండో సమావేశాన్ని ఫిబ్రవరి 20న నిర్వహించారు. ఈ మొక్కల నిర్వహణను పర్యవేక్షించే బాధ్యతను జిల్లా నీటి నిర్వహణ ఏజెన్సీకి అప్పగించారు.

గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా 1 మిలియన్ ప్లాంటేషన్ ను చేపట్టనున్నారు. తొలి విడతలో ఈ మార్చ్ నాటికి 3.5 లక్షల మొక్కలను పోర్టు సిద్ధం చేయనుంది. ఈ మొక్కలను నగరంలోని జీవీఎంసి, విఎంఆర్డీఏ, అటవీశాఖ, వివిధ పరిశ్రమలు, స్కూల్స్ కాలేజీలు, ఎన్జీవోలు మరియు ఇతరులకు వారి అవసరాల మేరకు అందించనున్నారు. తదుపరి వచ్చే సంవత్సరం మరో 3.5 లక్షల మొక్కలను పోర్టు అందించనుంది. సంస్థల అవసరాలకు అనుగుణంగా ఈ మొక్కలను వారివారి పరిధిలో నాటుకోవాల్సి ఉంటుంది. ఇక చివరి విడతను 2026.27 ఏడాదికి సిద్ధంచేసి అందించనున్నారు. దీంతో వచ్చే మూడేళ్లలో విశాఖపట్నం పోర్టు జిల్లా యాంత్రాంగం సంయుక్తంగా గ్రీన్ విశాఖ మిషన్ ను పూర్తి చేసేలా ప్రణాలికలు రూపొందించారు.

మిలియన్ ప్లాంటేషన్ లో భాగంగా విశాఖపట్నం పోర్టు ఏజెన్సీలోని పలు పాఠశాలలో 21 వేల మొక్కలు నగరంలో మరియు చుట్టు పక్కల ప్రాంతాల్లో వివిధ ఎన్జీవోలతో కలిపి ఇప్పటికే 50 వేల మొక్కలు నాటే ప్రక్రియను పూర్తిచేసింది. ప్లాంటేషన్ లో భాగంగా మామిడి, సపోట, కస్టర్డ్ ఆపిల్, కొబ్బరి, చింత వంటి పండ్ల రకాలు, వేప, బాదాం, కదంబ, డెలోనిక్స్, మహాగని వంటి అటవీ జాతులను అందిస్తున్నారు. ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీన్ విశాఖ మిషన్ పై వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాల అధికారులు, పరిశ్రమల ప్రతనిధులు, ఎన్జీవోలతో సమీక్షను నిర్వహించి ప్లాంటేషన్ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించనున్నారు. విశాఖపట్నం పోర్టు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ముందుకు తీసుకువెళ్లడంలో విశాఖ జిల్లా యాంత్రాంగం కీలకంగా వ్యవహరిస్తోంది.



# గ్రీన్ విశాఖ మిషన్ లక్ష్యం..

# 1 మిలియన్ ప్లాంటేషన్!

## విశాఖ పోర్టు, జిల్లా యాంత్రాంగం సంయుక్త కార్యాచరణ

## మొక్కల్ని సిద్ధం చేస్తున్న అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్, ఫిబ్రవరి 22: 'స్వచ్ఛతా క్యాంపెయిన్ 4.0, స్వచ్ఛతా హీ సేవా%-%2024'లో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరిట విశాఖ పోర్టు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో 'మెగా ప్లాంటేషన్ డ్రైవ్'ను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో స్థానికుల్ని కూడా భాగస్వాములుగా చేస్తూ పోర్టు ఈ కార్యక్రమాల్ని చేపట్టింది. ఇలా రానున్న మూడేళ్లలో 1మిలియన్ మొక్కల్ని నాటాలనే లక్ష్యం పెట్టుకుంది. ఈ మేరకు విశాఖ కలెక్టర్‌కు కూడా పోర్టు యాజమాన్యం శనివారం తన లక్ష్యాల్ని వివరిస్తూ ఓ లేఖ రాసింది. పోర్టు పిలుపునకు కలెక్టర్ హరీంధర ప్రసాద్ తక్షణమే స్పందించారు. పోర్టును అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు నిర్ణయించారు. ఈ మేరకు 'గ్రీన్ విశాఖ మిషన్'ను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటించారు. నగరంలోని అన్ని ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోస్, స్కూళ్లు, కళాశాలలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని విభాగాలతో ప్రతి గురువారం కలెక్టరేట్‌లో ఓ సమావేశం నిర్వహించాలని భావించారు. ఇలా తొలి సమావేశాన్ని ఈ నెల 13న, రెండో సమావేశాన్ని 20న నిర్వహించారు. మొక్కల నిర్వహణను పర్యవేక్షించే బాధ్యతను జిల్లా నీటి నిర్వహణ ఏజెన్సీకి అప్పగించారు.

### మొక్కలు సిద్ధం

తొలి విడతలో మార్చి నెలాఖరు నాటికి 3.5 లక్షల మొక్కల్ని పోర్టు సిద్ధం చేయనుంది. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, అటవీ శాఖ, వివిధ పరిశ్రమలు, స్కూళ్లు, కాలేజీలు, ఎన్జీవోలు, ఇతరులకు వారి అవసరాల మేరకు అధికారులు అందించనున్నారు. వచ్చే ఏడాది కూడా మరో 3.5 లక్షల మొక్కల్ని పోర్టు అందించనుంది. ఆయా సంస్థల అవసరాలకనుగుణంగా ఈ మొక్కల్ని వారివారి పరిధిలో నాటుకోవాల్సి ఉంటుంది. ఇక చివరి విడత 2026%-%27 ఏడాదికి సిద్ధం చేయనున్నారు. దీంతో వచ్చే మూడేళ్లలో విశాఖ పోర్టు, జిల్లా యాంత్రాంగం సంయుక్తంగా గ్రీన్ విశాఖ మిషన్ పూర్తయ్యేలా ప్రణాలికలు రూపొందించారు. పలు పాఠశాలల్లో 21వేలు, చుట్టు పక్కల ప్రాంతాల్లో వివిధ ఎన్జీవోలతో కలి ఇప్పటికే 50వేల మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేసింది. ప్లాంటేషన్‌లో భాగంగా మామిడి, సపోటా, కస్టర్డ్ ఆపిల్, కొబ్బరి, చింత వంటి పండ్ల రకాలు, వేప, బాదం, కదంబ, డెలోనిక్స్, మహాగని వంటి అటవీ జాతుల్ని కూడా అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి గురువారం కలెక్టరేట్‌లో గ్రీన్ విశాఖ మిషన్‌పై వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాల అధికారులు, పరిశ్రమల ప్రతనిధులు, ఎన్జీవోలతో సమీక్షను నిర్వహించి ప్లాంటేషన్ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించనున్నారు. విశాఖ పోర్టు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ముందుకు తీసుకువెళ్లడంలో విశాఖ జిల్లా యాంత్రాంగం కీలకంగా వ్యవహరిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.








# గ్రీన్ విశాఖ మెషీన్ లక్ష్యం 1 మిలియన్ ప్లాంటేషన్

## విశాఖపట్నం పోర్టు, జిల్లా యాంత్రాంగం సంయుక్త కార్యాచరణ



విశాఖపట్నం (విశ్వచిత్రకళ, ఫిబ్రవరి) : స్వచ్ఛతా కాంపెయిన్ 4.0, స్వచ్ఛతాహీ సేవా 2024లో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో మేగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను విశాఖపట్నం పోర్టు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలు చోట్ల నిర్వహించిందని పోర్ట్ కార్యదర్శి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో స్థానికులను భాగస్వాములుగా చేస్తూ పోర్టు ఈ కార్యక్రమాలను చేపట్టిందని, వచ్చే మూడేళ్లలో 1 మిలియన్ మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములు కావాలని పోర్టు యాజమాన్యం జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్‌కు జనవరి 22, 2025న లేఖ వ్రాసిందని పోర్టు పిలుపునకు విశాఖ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పర్యావరణ పరిరక్షణకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన





పోర్టు యాజమాన్యాన్ని అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు కలెక్టర్ ముందుకు వచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా గ్రీన్ విశాఖ మిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారని తెలిపారు. గ్రీన్ విశాఖ మిషన్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు కార్యచరణను రూపొందించామని, ఇందులో భాగంగా విశాఖ నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోస్, స్కూల్స్, కాలేజీలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రీన్ విశాఖ మిషన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను చర్చించేందుకు అన్ని విభాగాలతో ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా మొదటి సమావేశాన్ని ఫిబ్రవరి 13 న,రెండో సమావేశాన్ని ఫిబ్రవరి 20న నిర్వహించినట్లు తెలిపారు. ఈ మొక్కల నిర్వహణను పర్యవేక్షించే బాధ్యతను జిల్లా నీటి నిర్వహణ




ఏజెన్సీకి అప్పగించామని, గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా 1 మిలియన్ ప్లాంటేషన్ ను చేపట్టనున్నామని తెలిపారు. తొలి విడతలో మార్చ్ నాటికి 3.5 లక్షల మొక్కలను పోర్టు సిద్ధం చేయనుందని, ఈ మొక్కలను నగరంలోని జీవీఎంసి, విఎంఆర్డీఏ, అటవీశాఖ, వివిధ పరిశ్రమలు, స్కూల్స్ కాలేజీలు, ఎన్జీవోలు మరియు ఇతరులకు వారి అవసరాల మేరకు అందించనున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం మరో 3.5 లక్షల మొక్కలను పోర్టు అందించనున్నట్లు తెలిపారు. సంస్థల అవసరాలకు అనుగుణంగా ఈ మొక్కలను వారివారి పరిధిలో నాటుకోవాల్సి ఉంటుందని, ఇక చివరి విడతను 2026.27 ఏడాదికి సిద్ధంచేసి అందించనున్నట్లు తెలిపారు. దీంతో వచ్చే మూడేళ్లలో విశాఖపట్నం పోర్టు జిల్లా యాంత్రాంగం సంయుక్తంగా గ్రీన్ విశాఖ మిషన్ పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారని వేణుగోపాల్ ప్రకటనలో తెలిపారు.

# VPA launches green drive to plant 1 million saplings

**EXPRESS NEWS SERVICE**
@ Visakhapatnam



VISAKHAPATNAM Port Authority (VPA) has initiated a large-scale plantation drive under Swachhata Campaign 4.0 and Swachhata Hi Seva (SHS) 2024, with the theme Ek Ped Maa Ke Naam.

The initiative aims to plant one million saplings across the erstwhile Visakhapatnam district over three years.

The VPA, with support from the district administration, launched the Green Visakha Mission to enhance the city's green cover. This collaborative effort includes government departments, NGOs, schools, and colleges, with the District Water Management Agency (DWMA) overseeing sapling maintenance. A weekly review at the District Collector's Office ensures systematic implementation. The mission aims to plant 10.5 lakh saplings in three phases: 3.5 lakh by March 2025, another 3.5 lakh in 2025-26, and the final phase in 2026-27. VPA has already planted 71,000 saplings, including fruit-bearing and forest species, contributing to a greener and healthier environment.

# Vizag Port plans to complete one million plantation drive by 2027

**The Hindu Bureau**
VISAKHAPATNAM

The Visakhapatnam Port Authority (VPA), in association with Andhra Pradesh, has decided to complete the one million plantation programme under its Green Visakha Mission in a phased manner by 2027.

The first phase will be completed by March, 2025. The VPA will provide 3.5 lakh saplings, which will be distributed among the GVMC, VMRDA, forests, industries, schools, colleges, and NGOs based on their requirements.

In the second phase, another 3.5 lakh saplings will be provided.

In the final phase, during 2026-27, the remaining saplings will be distributed, ensuring the completion of the mission, said a release on Saturday.

The Visakhapatnam Port Authority has already planted 21,000 saplings in various agency schools and 50,000 saplings in and around the city in collaboration with NGOs.

The plantation includes fruit-bearing species such as mango, sapota, custard apple, coconut, and tamarind, along with forest species such as neem, almond, kadamba, delonix, and mahogany. As part of Swachhata Campaign 4.0 and Swachhata Hi Seva 2024, the Visakhapatnam Port Authority launched a plantation drive under the theme 'Ek Ped Maa Ke Naam' at multiple locations across the undivided Visakhapatnam district. To achieve its goal, the VPA requested the Visakhapatnam Collector's support.

Collector M.N. Harendhira Prasad decided to hold a review meeting every Thursday.